# నాల్గవ పాఠం
# الدرس الرابع

## ప్రవక్త పదవి
## النبوة

ముహమ్మద్ (ﷺ)కి నలభై సంవత్సరాల వయస్సు సమీపిస్తున్న కొద్దీ ఆయనలో ఏకాంత భావన పెరగ సాగింది. మక్కాకు తూర్పు దిశలో ఉన్న ఓ కొండ, అందులోని హిరా గుహలో ఉండి ఆయన అల్లాహ్ ఆరాధనలో రేయింబవళ్ళు గడిపేవారు. ఒక రాత్రి, అది రమజాను నెల 21వ రాత్రి, ఆయన అదే గుహలో ఉన్నారు. అప్పటికీ ఆయనకు నలభై సంవత్సరాలు పూర్తి నిండినవి. జిబ్రీల్ దూత వచ్చి **"చదువు** "అని అన్నాడు .నాకు చదవటం రాదన్నారాయన .ఆ దూత ఆయన్ను గట్టిగా కౌగలించుకొని వదిలి చదువు అన్నాడు .అప్పటికీ ఆయన నాకు చదువు రాదు అనే సమాధానమిచ్చారు . అందుకు జిబ్రీల్ రెండు ,మూడు సార్లు గట్టిగా అదిమి వదిలారు ,ఆ తర్వాత ఇలా చదివాడుః **(ఓ ప్రవక్తా!) పఠించు, సర్వాన్ని సృష్టించిన నీ ప్రభువు పేరుతో, ఆయన పేరుకుపోయిన నెత్తుటి ముద్దతో మానవుణ్ణి సృజించాడు. పఠించు, నీప్రభువు పరమ దయాళువు. ఆయన కలం ద్వారా జ్ఞానం నేర్పాడు. మనిషి ఎరుగని జ్ఞానాన్ని అతనికి నేర్పాడు. (అలఖ్ 96: 1-5)**.

ఇలా ముహమ్మద్ (ﷺ)కు ప్రవక్త పదవి నొసంగబడినది. కాని ఈ సంఘటన తర్వాత ముహమ్మద్ (ﷺ) హిరా గుహలో ఉండలేక పోయారు, కంపించిన హృదయంతో తిరిగి ఇంటికి వచ్చేశారు. నాకు దుప్పటి కప్పండి, నాకు దుప్పటి కప్పండి అని ఖదీజాతో అన్నారు. కాసేపటికి భయం దూరమయింది. అప్పుడు జరిగిన సంఘటన సతీమణి ఖదీజకు వినిపిస్తూ నాకు నా ప్రాణ భయముందని అన్నారు. అది విని ఖదీజ ధైర్యం చెబుతూ, "మిమ్మాటికి అలా జరగదు. అల్లాహ్ సాక్షిగా! అల్లాహ్ మిమ్మల్ని ఎన్నాటికీ అవమానపరచడు. మీరు బాంధవ్యం పెంపొందిస్తారు, ఇతరుల భారాన్ని భరిస్తారు, ఏమి లేనివారికి (సంపాదించి) ఇస్తారు. అతిథులను గౌరవిస్తారు, ఆపదల్లో ఉన్నవారికి న్యాయం లభించుటకు సహాయపడతారు". అని చెప్పింది. (బుఖారీ 3).

ప్రవక్త (ﷺ) అల్లాహ్ ఆరాధన కొనసాగించ- డానికి కొద్ది రోజుల తర్వాత తిరిగి హిరా గుహకి వచ్చారు. ఆరాధన పూర్తి చేసుకొని తిరిగి మక్కా రావడానికి గుహ నుండి దిగి వస్తూ, పల్లపు ప్రాంతంలో ఉండగా ఆకాశం నుండి ఒక శబ్దం వినిపించింది. తెలెత్తి చూసే సరికి జిబ్రీల్ భూమ్యాకాశాల మధ్యలో కుర్చీపై కుర్చున్నాడు. అతన్ని చూసి ప్రవక్త భయకంపితులై ఇంటికి వచ్చి నాకు దుప్పటి కప్పండి అని అన్నారు. అప్పుడే కొంత సేపటికీ ఈ వహీ అవతరించింది. **వస్త్రం కప్పుకొని పడుకున్న ఓ మనిషి! లే, లేచి హెచ్చరించు. నీ పుభువు ఘనతను చాటి చెప్పు. నీ దుస్తులను పరిశుభ్రంగా ఉంచుకో. మాలిన్యానికి దూరంగా ఉండు. (ముద్దస్సిర్ 74: 1-5).** ఆ తరువాత వహీ ఎడతెగకుండా రావడం మొదలయింది .

ప్రవక్త (ﷺ) ధర్మ ప్రచారం ఆరంభించిన తొలి సందర్భంలోనే ఆయన గౌరవనీయులైన సతీమణి ఖదీజ రజియల్లాహు అన్హా విశ్వాస ప్రకటనను స్వీకరించింది. అల్లాహ్ మాత్రమే ఏకైక ఆరాధ్యుడని, ఆమె భర్త అల్లాహ్ యొక్క సత్య ప్రవక్త అని సాక్ష్యమిచ్చింది. స్త్రీ పురుషుల్లో మొట్టమొదటిసారిగా ఇస్లాం స్వీకరించినవారు ఈ స్త్రీ మూర్తియే. ఆమె తర్వాత ప్రవక్త తమ ప్రాణ మిత్రుడైన అబూ బక్ర్ ఈ విషయం చెప్పినప్పుడు అతను కూడా నిస్సంకోచంగా విశ్వసించి ,ఆయన్ను సత్యపరిచాడు .తల్లి మరియు తాత మరణానంతరం ఆయన్ను పోషించి ,మంచి విధంగా చూసుకున్న పినతండ్రి అబూ తాలిబ్ ,అతను చేసిన మేలుకు బదులుగా ప్రవక్త అతని సంతానంలో ఒకడైన అలీని తన వద్ద ఉంచి పోషించసాగారు .అలీ చిన్న వయస్సులో ఉన్నప్పటికీ అతని హృదయం వికసించి తను కూడా విశ్వసించాడు .ఆ తర్వాత ఖదీజ రజియల్లాహు అన్హా బానిస జైద్ బిన్ హారిస కూడా విశ్వాసుల్లో కలిశాడు .

ప్రవక్త (ﷺ) ఇస్లాం ధర్మ ప్రచార కార్యాన్ని గుప్తంగా నిర్వహించ సాగారు. అప్పట్లో ఇస్లాం స్వీకరించేవారు తమ ఇస్లాంను రహస్యంగా ఉంచేవారు. ఏ ఒక్కరి విషయం వెల్లడైనా ఖురైషుల నానారకాల శిక్షలకు గురి కావలసి వచ్చేది. విశ్వాసులు ఇస్లాం నుండి తిరిగి అవిశ్వాసులవ్వాలని ఖురైషులు హింసించేవారు, కాని ఏ ఒక్కరూ వెనుదిరగలేదు.

ఆ సందర్భంలో ప్రవక్త సహచరులు నమాజు గాని వేరే అల్లాహ్ ఆరాధన గాని ముష్రికులకు తెలియకూడదని మక్కా కనుమల్లో చేసేవారు.